17వ
నిత్య దినపత్రిక సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,17 డిశంబర్ 2023

సి.ఐ.ఎఫ్.ఇ ను సందర్శించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన డిపార్ట్మెంట్ అఫ్ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ బిఎస్సీ విద్యార్థులు కాకినాడలో గల కేంద్రీయ మత్స్య విద్యా సంస్థ (సి.ఐ. ఎఫ్ . ఇ) ను సందర్శించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ డిపార్ట్మెంట్ విద్యార్థులు తమ క్షేత్ర సందర్శనలలో భాగంగా సి.ఐ. ఎఫ్. ఇ కు వెళ్లారు. సి.ఐ.ఎఫ్.ఇ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ మురళీధర్, సైంటిస్ట్ డాక్టర్ శ్యామల మరియు తదితర సాంకేతిక సిబ్బంది విద్యార్థులకు ఉప్పునీటి చేపల చెరువుల యాజమాన్య పద్ధతులు, సాగు విధానము, వివిధ రకముల ఉప్పునీటి చేపలు మరియు రొయ్యల సాగులో గల నీటి యాజమాన్య పద్ధతులు, మేతల యజమాన్యము, ప్రోబయోటిక్స్ ఉపయోగము మరియు వ్యాధులు మరియు వాటి నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ సందర్శనలో ఫిషరీస్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె నరసింహమూర్తి, అధ్యాపకులు మహమ్మద్ అలీ, పి అనూష, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ ఈ విధమైన క్షేత్ర సందర్శనల వలన విద్యార్థులు మరిన్ని కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని, క్షేత్ర సందర్శనలో నేరుగా తెలుసుకుంటారు కాబట్టి విద్యార్థులకు మరింత ఉపయోగపడుతుందని అన్నారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఫిషరీస్ కోర్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఎస్సీ ఫిషరీస్ విద్యార్థులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి అభినందించారు.

చంద్రబాబుతోనే ధర్మపాలన సాధ్యం

-మన భవిష్యత్తు నాయకుడు లోకేష్
-యువగళం పాదయాత్ర ముగింపు సభకు తరలి వెళదాం
-జనసేన... టీడీపీ కూటమితోనే మార్పు సాధ్యం
-సిటీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో టీడీపీ నేతలు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుతోనే ధర్మ పాలన సాధ్యమని, మనందరని భవిష్యత్తు నాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని తెలుగుదేశం పార్టీ నేతలు ముక్తకంఠంతో నొక్కి ఒక్కానించారు. ఆ ఇద్దరు మంచి విజన్ ఉన్న నాయకులని, ప్రతి సమస్యను అవగాహన చేరుకుని ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపించే సత్తా వారిలో ఉందన్నారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం స్థానిక మెయిన్ రోడ్డులోని హోటల్ జగదీశ్వరిలో జరిగింది. టీడీపీ నగర అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, టీడీప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు రాష్ట్ర టిఎన్టియూసీ ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, రాజమహేంద్రవరం సిటీ పరిశీలకురాలు చిల్లా జగదీశ్వరి తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 20 తేదీన జరగనున్న ఎన్నికల శంఖారావం సభకు రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం నుంచి వేలాదిగా తరలివెళ్లాలని పిలుపునిచ్చారు. జనసేన-టీడీపీలతోనే రాష్ట్రంలో మార్పు సాధ్యమన్నారు. రానున్న రోజుల్లో వచ్చేది జనసేన-టీడీపీ ప్రభుత్వమే అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టిన మొదట్లో హేళనగా మాట్లాడిన నోళ్లు ఈ రోజు మూత పడ్డాయన్నారు. ఆ పాదయాత్రకు వస్తున్న ప్రజాధరణ, అలాగే లోకేష్ మాట్లాడుతున్న తీరు, ప్రజలతో మమేకమవుతున్న తీరు చూస్తుంటే వైకాపా వారి నోట మాటలు రావడం లేదన్నారు. ప్రతి చిన్న సమస్య పట్ల ఆయన స్పందించడం, ప్రజా సంక్షేమం కోసం ఏం చేయాలన్న ఆలోచనతోనే ఆయన నిత్యం ప్రతితపిస్తున్నారన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా ఒక మంచి మ్యానిఫెస్టో తయారు చేసే అవకాశం వచ్చిందన్నారు. ఇక జగన్ ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ నాయకులను కానీ, కార్యకర్తలను కానీ ఎన్నో రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని, ప్రతి విషయం తమ అధినాయకుల దృష్టిలో ఉందని, ప్రతి సంఘటనకు ప్రతి చర్య తప్పకుండా ఉంటుందని హెచ్చరించారు. ప్రస్తుతం అంగన్వాడీవర్కర్లు, ఆశ వర్కర్లను వేధిస్తున్నారని, వారందరినీ కలిసి మీవెంటే ఉంటామని తెలుగుదేశం పార్టీ ధైర్యం చెప్పి వచ్చామన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ సూపర్ సిక్స్ మేనిఫెస్టో ప్రజలకు బాగా నచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో చం ద్రబాబును సీఎంగా చేసుకోకపోతే రాష్ట్రం అంధకా రంలోకి నెట్టబడుతుందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ నేతల కల్లబొల్లిమాటలు నమ్మిన ప్రజలు ఒక్కచాన్స్ ఇచ్చినందుకు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, 2024లో ప్రజలు ఆలోచించి ఓటువేయాలని కోరారు. జగన్ ప్రతిపక్షనేతగా మద్యాన్ని నిషేధిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక నాశిరకం బ్రాండ్లను

తీసుకొచ్చి మహిళల పసుపుకుంకుమలను చెరిపేస్తున్నారని ధ్వజమెత్తారు. 45ఏళ్లలోపు బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పింఛన్ ఇస్తానని ఇచ్చిన హామీ తుంగలో తొక్కేశారన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటుచేసి మహిళలను ఆర్థికంగా బలోపేతం కోసం కృషిచేసిన దార్శనీకుడు చంద్రబాబు అని కొనియాడారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో మహిళలపైదౌర్జన్యాలు,అత్యాచారాలు పెరిగిపోయాయన్నారు. ఈ దారుణాలన్నీ ఆగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిందేనన్నారు. ఎన్నికల శంఖారావం సభకు భారీ ఎత్తున తరలి వెళ్ళాలని, అందుకు సంబంధించి రవాణా వ్యవహారాలన్నీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య చూస్తారని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ సమావేశంలో ముందుగా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నగర కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి - దవులూరి

పెద్దాపురం,మేజర్ న్యూస్: దివ్యాంగుల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకా లు ప్రవేశపెట్టిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందని రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మరియు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు తెలిపారు. శనివారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక భవిత కేంద్రం నందు ఎంఇఓ అధ్యక్షతన దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దవులూరి దొరబాబు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులైనటువంటి పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వారికి కావలసిన అవసరాలను సమకూరుస్తామని, అలాగే ఈ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, ఎస్ఎస్ఏ కోఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు, భవితసిబ్బందిదుర్గాప్రసాద్‌రెడ్డి,విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, దివ్యాంగుల విద్యార్థులు,వారి తల్లితండ్రులు, పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో టీబీపై అవగాహన కార్యక్రమాలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : 2030 నాటికి క్షయ వ్యాధి నిర్మూలన ప్రపంచ ఆరోగ్య సంస్థ ధ్యేయమని, ఈకార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాల్లో టీబీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రకృతి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ సుబ్బరాజు విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా క్షయవ్యాధి అంతానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ధ్యేయంగా పనిచేస్తుందని ప్రకృతి స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జి. సుబ్బరాజు అన్నారు. శనివారం గంగవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్షయ వ్యాధి అవగాహన, నిర్మూలన కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆయన విడుదల చేశారు. ప్రకృతి సంస్థ ద్వారా ఏజన్సీలో క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి టెస్టులు చేస్తున్నామన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 510 గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. గుర్తించిన క్షయ వ్యాధిగ్రస్తులకు అవగాహన కల్పించి వ్యాధి నిర్మూలనకు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. ఏజన్సీలో పిహెచ్‌సీల పరిధిలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఏడు మండలాల్లో ప్రతీ గ్రామంలో తమ సంస్థకు చెందిన 850 మహిళా కార్యకర్తల క్షయ వ్యాధి నిర్మూలనలో భాగస్వామ్యులుగా ఉన్నారని ఆయన తెలిపారు. ప్రజలతోపాటు గ్రామాల్లో మందుల షాపులు, ఆర్ఎంపీ వైద్యులను వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ ఏడాది అనుమనితులను 145మంది గుర్తించి పరీక్షలు చేయించామన్నారు. క్షయ వ్యాధిగ్రస్తుల సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని, వారికి 25 రకాల హక్కులు ఉన్నాయని ఆయన వివరించారు. నిరంతరం దగ్గు వస్తే క్షయ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం 2025 నాటికే టీబి నివారణకు చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ ఏడాది గ్రామస్థాయిలో క్షయ వ్యాధిపై మరింత ప్రజల్లో చైతన్యం చేసేందుకు సర్పంచులతో ఎంవోయూ చేసుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో ప్రకృతి సేవా సంస్థ కోఆర్డినేటర్లు కె.రాంబాబు, కె.వినయ్ పాల్గొన్నారు.

జనవరి నెల నుండి రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం

అల్లవరం, మేజర్ న్యూస్ : జనవరి నెల నుండి రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం మొదలవుతుందని దీన్ని కూడా ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మీ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరు చుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్సీ సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్, శుక్రవారం జరిగిన సమావేశంలో సామాజిక పెన్షన్ 2,750 నుండి 3,000 రూపాయలకు పెంచుతూ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడం గర్వించదగ్గ విషయమని, మన ప్రియతమ ముఖ్యమంత్రి "చెప్పాడంటే చేస్తాడు అంతే" అనే నినాదంతో "జగనే మా నమ్మకం" అని ప్రజలు విశ్వసించేలా నిర్ణయాలు తీసుకోవడంలో జగన్మోహన్ రెడ్డికి ఎవరు సాటిరారన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల, విద్య పట్ల ఇంతటి నిబద్ధతతో పనిచేసే ముఖ్యమంత్రి దొరకటం ఆంధ్రప్రదేశ్ ప్రజలు చేసుకున్న అదృష్టమని తెలియజేశారు. జనవరి నెల నుండి రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం మొదలవుతుందని దీన్ని కూడా ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని మీ యొక్క ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని, ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

శృంగార వల్లభ స్వామి దర్శనానికి పాటెత్తిన భక్తులు

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసయున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇఓ మరియు జిల్లా దేవదాయ శాఖ అధికారి పులి నారాయణమూర్తి, దేవస్థాన ఛైర్మన్ కర్రి జగదీష్‌లు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,47,730/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.58,416/-లు, కేశఖండన ద్వారా రూ.9, 360/- వెరశి రూ.2,15,506/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఎంపిటిసి కుంచె బుచ్చిరాజు, దేవస్థాన కమిటి సభ్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల ధర్నాకు జనసేన మద్దతు

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ కాకినాడ సిటిలో పి.ఏ.సి సభ్యులు & కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన ధర్నా శిబిరాన్ని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య సందర్శించారు.ఈ సందర్భంగా తలాటం మాట్లాడుతూ అంగన్వా డీలకు మద్దతుగా తమ నాయకుడు పవన్ కళ్యాణ్ సందేశాన్ని వారికి అందచేసి తమ మద్దతుని ప్రకటించారు. ఓట్లు అడుక్కొంటున్న వేళ హామీల మీద హామీలు ఇచ్చి తీరా వారి అవసరం తీరిపోయాకా పూచికపుల్లలా తీసెయడం ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నైజం అని ప్రజలకు తేటతెల్లం అయ్యిందన్నారు. అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి కార్యాలయల తాళాలను బద్దలు కొట్టి జులుం ప్రదర్శించడం వారి అదుపులోకి తీసుకోవడం చాలా దారుణమనీ దీనికి ఫలితం తప్పకుండా ఈ జగన్మోహన్ రెడ్డి అనుభవిచాలన్నారు. అంగన్వాడీలకు తమ మద్దతుని పార్టీ పి.ఏ.సి సభ్యులు & కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ అందచేస్తారనీ, వెనకడుగు వేసే ప్రసక్తేలేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, మండపాక దుర్గాప్రసాద్, దారపు సతీష్, దుర్గా శివకుమార్, చీకట్ల వాసు, బట్టు లీల, మిరియాల హైమావతి, బండి సుజాత, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలు నిర్మాణానికి హౌసింగ్ చైర్మన్ హామీ..

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణంలోని 2వ వార్డు లో ఉన్న టీచర్స్ కాలనీలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజక వర్గ వైసీపీ ఇంఛార్జి దవులూరి దొరబాబు హామీ ఇచ్చారు. శుక్రవారం రాత్రి ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీలో గ్రాండ్ క్రిస్టమస్ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలో ముఖ్య అతిథిగా హౌసింగ్ చైర్మన్ దొరబాబు విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో పూర్వం పెద్దభావి స్థలం ప్రస్తుతం ఖాళీగా ఉన్నందున కొందరు వ్యక్తులు దానిని ఆక్రమించు కునేందుకు ప్రయత్నిస్తున్న పరిస్థితుల్లో విశ్రాంత ఆర్థానిపాధ్యాయులు ఐఈ జీవన్ కుమార్, బియస్ వందనం, కాలనీ నాయకులు దానిని కమ్యూనిటీ హాలుకు కేటాయించి దాని నిర్మాణానికి నిధులు సమకూర్చాలని హౌసింగ్ చైర్మన్ ను కోరారు.

-క్రైస్తవ బిడ్డను మరోసారి సీఎంను చెయ్యాలి :రాష్ట్రంలో క్రైస్తవ ప్రజలకు, పాస్టర్లు ఎంతో సంక్షేమాన్ని అందిస్తున్న క్రైస్తవ బిడ్డ అయిన సీఎం జగన్మోహన రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా తీసుకు రావాలని హౌసింగ్ చైర్మన్ దొరబాబు కోరారు. అలాగే కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోసెస్ మాట్లాడుతూ మన పట్టణానికి చెందిన యువ నాయకులు, మన మధ్య పెరిగిన నాయకులు హౌసింగ్ చైర్మన్ దొరబాబు మొట్టమొదటిగా స్తానికుడిగా ఎమ్మెల్యే అయ్యే అవకాశం వచ్చినందున రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే గా గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కొవ్వొత్తుల ఆరాధన ప్రారంభించి, కెకును కోసి హౌసింగ్ చైర్మన్ దొరబాబు క్రిస్టమస్ వేడుకలు ప్రారంభించారు. అనంతరం హౌసింగ్ చైర్మన్ దొరబాబు కాలనీ కుటుంబాలు ఘనంగా సన్మానించి గౌరవించారు. ఈ వేడుకల్లో ఇంకా సంఘ కాపరి రేవ. బి కిరణ్ కుమార్, కౌన్సిలర్ లు పిట్టా సత్య నారాయణ, పాలిక కుసుమ చంటిబాబు, క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు సల్లూరి కళ్యాణ్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు జివి రాఘవ, బి జాన్ బా, పిడి ఎండీవి ప్రసాద్, ఆదిత్య కళాశాల ప్రొఫెసర్ పున్నమి చంద్రుడు, హెచ్ఎం బి అన్నపూర్ణ, స్టేట్ బ్యాంక్ ముఖ్య నగదు మేనేజర్ హెలీనా పున్నమి చంద్రుడు, పాస్టర్ లు స్టీఫెన్, డేవిడ్ రాజు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

జీవీకే కిట్లు పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి

- సమగ్ర శిక్షా సీఎంఓ చామంతి

సామర్లకోట, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న జగనన్న విద్యా కానుకల కీట్లు పట్ల మండల విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సమగ్ర శిక్ష సీఎం ఓ చామంతి నాగేశ్వరావు అన్నారు. శనివారం సాయంత్రం సామర్లకోట మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చామంతి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న కిట్లు ఇప్పటివరకు రోలు ప్రకారం పంపిణీ చేయగా వాటిలో అతంటికేషను అయిన డేటాను మాత్రమే తీసుకుంటామని మిగిలిన కిట్లను మండల విద్యాశాఖ కార్యాలయంలో జాగ్రత్తగా భద్రపరిచి ఉంచాలన్నారు. ఎందుకంటే జీవీకే ఫైవ్‌లో ఈ కిట్లను తగ్గించి రాబోయే కిట్లకు ఇండెంట్ పెడతామని తెలిపారు. మన జిల్లాలో 1,59 794 మంది పిల్లలకు జగనన్న విద్యా కానుక ఇ పంపిణీ చేశామన్నారు. అయితే దీనిలో సామర్లకోట మండల విద్యాశాఖ కార్యాలయంకి 9 259 జేవీకే ఇచ్చామని అన్నారు రోలు ప్రకారం కిట్లు ఇవ్వడం జరిగిందని అయితే అతంటికేషన్ లో వచ్చిన రిపోర్టు ప్రకారం మాత్రమే కిట్లు జారీ అయినట్లుగా ప్రభుత్వం పరిగణిస్తుంది అని తెలిపారు. దీని కారణంగా అతంటికేసిన అవలేని కిట్లని ఎమ్మార్సీ కార్యాలయం భద్రంగా ఉంచాలని తెలిపారు అదేవిధంగా యుడేస్ ప్లస్ లో పాఠశాల మౌలిక సదుపాయాలు సంబంధించి వాస్తవ డేటా ఇవ్వాలని తెలిపారు . దీనిలో భాగంగా భవితా కేంద్రాలకు సంబంధించి 21 రకాల వికలాంగులత్వంలో ఉన్నాయని వాటిని యు డైస్ లో తప్పనిసరిగా నమోదు చేయాలని అన్నారు. చాలామంది పిల్లలను వికలాంగులుగా ఉంటే వారిని సాధారణ విద్యార్థులుగా నమోదు చేయడం వల్ల ప్రభుత్వం నుంచి రావాల్సిన బడ్జెట్ పూర్తిగా రావడంలేదని కాబట్టి యు డైస్ లో ఖచ్చితంగా సమాచారాన్ని ఇవ్వాలని అన్నారు ప్రతి పాఠశాలలో జేవికే ఇట్లు ప్రతి విద్యార్థి ధరించే విధంగా చూడాలని ఏ విద్యార్థి అయినా జెవికె వస్తువులు ధరించకపోతే సంబంధిత హెడ్మాస్టర్ పై చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 పి పుల్లయ్య సిఆర్పిలు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీలకు మూడు పార్టీల మద్దతు..

- రూ.26 వేలు వేతనం పెంచాలి
- తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలి

గోకవరం, మేజర్ న్యూస్ : అంగన్వాడీలు పలు రకాల డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయాలని తహసిల్దార్ కార్యాలయం సమీపంలో డిసెంబర్ 8వ తేదీ నుండి నిరవధిక సమ్మెను చేపట్టారు. ఇందులో భాగంగానే శనివారం 5వ రోజుకు కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మెలో మూడు పార్టీల నాయకులు మద్దతునిచ్చారు. వైసిపి పార్టీ, టిడిపి పార్టీ, జనసేన పార్టీ ఈ మూడు పార్టీల నాయకులు తమ డిమాండ్ల కోసం నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు సంఘీభావం తెలిపారు. 1. అంగన్వాడీలకు కనీస వేతనాలు 26 వేలు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలి 2. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలి 3. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్లను ఇవ్వాలి 4. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలి ఫ్రీ స్కూల్ బలోపేతం చేయాలి 5. వెల్ఫేర్ ప్రమోషన్ లో నిబంధనలు రూపొందించాలి ప్రమోషన్ వయసు 50 సంవత్సరాలకు పెంచాలి 6. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం. బీమా ఇవ్వాలి 7. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి గ్యాస్ ను ప్రభుత్వమే సరఫరా చేయాలి 8. లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలి ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేయాలి 9. 2017 టి ఏ బిల్లులు ఇతర బకాయిల బిల్లుల్ని వెంటనే ఇవ్వాలని పలు న్యాయమైన డిమాండ్లతో నిరవధిక సమ్మెను చేస్తున్న వీరికి మండల మూడు పార్టీల నాయకులు మద్దతు తెలుపుతూ.. సంఘీభావం తెలియజేశారు.

కాకరపర్రులో లబ్ధిదారులకు సి క్లాస్ పట్టాలు అందించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో రూ.25.80 లక్షల వ్యయంతో నిర్మించిన డా.వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని నిడదవోలుశాసనసభ్యులు .జి.శ్రీనివాస్ నాయుడు డిసెంబర్ 16వ తేదీ శనివారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో సి-క్లాస్ లంక భూముల లీజు పట్టాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో కాకరపర్రు గ్రామంలో సుమారుగా రూ.11.45 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయారు, అలాగే సంక్షేమ కార్యక్రమాలు నిమిత్తం సుమారుగా రూ.32.42 కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమచేశామన్నారు.సి-క్లాస్ లంక భూముల లీజు పట్టాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేసిన లబ్దిదారులు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడుతో పెరవలి మండల ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, జడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజని కిచ్చు, స్టేట్ డైరెక్టర్ పెరవలి వైసిపి మండల పార్టీ అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణ, ఎంపీడీవో సింగంశెట్టి రమేష్ సీనియర్ అసిస్టెంట్ అరిగెల వేణుగోపాలరావు జేసియస్ మండల ఇంచార్జి రామడుగుల సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ గుబ్బల ఆదిలక్ష్మి శ్రీనివాస్, రైతు విభాగం అధ్యక్షులు ఒంటుమిల్లి రత్నాజీ వైసీపీ రాష్ట్ర నాయకుడు కుందుల భూపతిరావు చర్ల శ్రీరామచంద్రమూర్తి అంజి మండల గ్రామ నాయకులు, కార్యకర్తల

సివిల్స్, గ్రూప్స్ పరీక్షలకు శిక్షణ వాయిదా

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన గిరిజన యువతీ యువకులకు సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1, గ్రూప్2 ఉద్యోగాల శిక్షణ కొరకు ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభం కావాల్సిన శిక్షణ తరగతులు అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే తెలిపారు. శనివారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి సివిల్ సర్వీసెస్, గ్రూప్1, గ్రూప్2 ఉద్యోగాల శిక్షణకు సంబంధించిన క్లాసులు అనివార్య కారణాల వలన వాయిదా వేయడం జరిగిందని, ఈ శిక్షణ ఎప్పటి నుండి నిర్వహించేది తేదీ తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1, గ్రూప్ 2, శిక్షణకు ఎంపికైన గిరిజన యువతీ యువకులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన తెలిపారు.

"వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర"

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : "వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర" కార్యక్రమంలో భాగంగా ఈరోజు పి గన్నవరం మండలం, మండల డెవలప్మెంట్ అధికారిని భారతి పర్యవేక్షణలో వై కొత్తపల్లి గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ తోరం వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన గ్రామ సభ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు సభను ఉద్దేశించి వేమా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బొడుగు బలహీన అట్టడుగు వర్గాల కోసం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ఉచిత బియ్యం జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి, ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ద్వారా ప్రతి వ్యక్తికి ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా ఐదు లక్షల వైద్య ఖర్చులను అందజేస్తూ నిరుపేదల పాలిట పెద్ద కొడుకుగా నిలిచారని ఈ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం వికసిత భారత సంకల్పయాత్ర అధికారులచే నడిపిస్తున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపూడి మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, తిక్క సత్యనారాయణమూర్తి, అడ్డాల వెంకటేశ్వరరావు, చెల్లింగి త్రినాథరావు, కొల్లి సూర్యారావు, మరియు అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

గెలుపోటములల్లో కమ్యూనిస్టు పార్టీలే కీలకం

-అశ్రద్ధ చేస్తే అంతే సంగతులు
-పొత్తులు ఎప్పుడు పొడుస్తాయో..
-2024 కోసం ఎత్తులు పైఎత్తులు.. -విజయం ఎవరిదో..

వి.ఆర్.పురం,మేజర్న్యూస్ : రెండు తెలుగు రాష్ట్రాలలో గెలుపోటములు నిర్ధేశించే శక్తి కమ్యూనిస్టు పార్టీలకే ఉంటుంది.చివరి నిమిషం వరకు పొత్తులు పెట్టుకొనేందుకు,ఆశక్తి చూపి,అధికారానికి దూరమైన ప్రక్క రాష్ట్ర పరిస్థితికళ్ళకు కట్టినట్లు చూపించారు అక్కడి ప్రజలు.సి.పి.ఐ.పార్టీ కాంగ్రెస్ పార్టీ పోతుపెట్టుకొని కొత్తగూడెం ఘనవిజయం సాధించింది అందరికీ తెలిసిందే!అంటే సి.పి.ఐ.పార్టీ ఓట్లు, కాంగ్రెస్ పార్టీకి మిగతా 118 నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు బదిలీ చేస్తూ కాంగ్రెస్ పార్టీకి మంచి విజయాన్ని అందించారు. ఇది అక్షర సత్యం. మోసం చేసిన బి.ఆర్.ఎస్. పార్టీని పాతాళంలోని నెట్టారు.అక్కడ ఫలించిన ఎత్తులు కొంత బిన్నంగా ఉన్నా!సి.పి.ఎం.సి.పి.ఐ. వారి ఓట్లు ఎవరికైతే బదిలీ ఔతాయో!ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆపార్టీ అధికారంలోకి రావడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయనేది కచ్చితంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 175 నియోజకవర్గాల్లో కమ్యూనిస్టు పార్టీలకు గెలుపోటములు నిర్ధేశించే ఓటుబ్యాంకు మాత్రం ఉంది.ఇంకా టైం! ఉంది కాబట్టి2024 మార్చిలో ఎవరు ఎటువైపు మొగ్గు చూపుతారో!ఏం జరుగుతోందో ఇప్పుడే చెప్పలేం? కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అధికార పార్టీ కొంత బలంగా కనిపించినా,తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ,రాష్ట్రంలో కొత్త ట్రెండ్ సెట్ చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తోంది.పోటీ మాత్రం నువ్వానేనా! అనే రీతిలోసాగుతుంది అనడంలో సందేహం లేదు.2024 ఎన్నికల్లో హోరాహోరీ పోరు తప్పదు. భారతీయ జనతా పార్టీ,జనసేన,తెలుగుదేశం,కలిసి పోటీ చేసే అవకాశాలువచ్చినప్పటికీ,ఏంజరుగుతోందోననిరాజకీయ విశ్లేషకులు, మేధావులు, ఇంకాఒకఅంచనాకు రావడంలేదు. అధికార పార్టీ వై.సి.పి. మాత్రం ఒంటరిగావెళ్ళేఅవకాశంకనిపిస్తోంది.ఒంటరిగా నెగ్గుకురావడం అంత ఈజీ కాదని కొందరి వాదన,రాజకీయాల్లో శాస్వత శత్రువులు ఉండరు, శాశ్వత మిత్రులు ఉండరు. తెలుగుదేశంపార్టీ, జనసేన పార్టీ,సి.పి.ఐ.పార్టీ,సి.పి.ఎం.పార్టీకలిస్తేమాత్రంఅధికార వై.సి.పి .ప్రభుత్వానికి కొంత ఇబ్బందికర పరిస్థితులు లేకపోలేదు.హోరా హోరీగా "నెక్టూనెక్,"తప్పదనిఅంచనా వేస్తున్నా రు. అధికార పార్టీపై ఇప్పటికే కొంత గందరగోళం మొదలయ్యింది. ఇంచార్జీలను మారు స్తుంది. కొత్త ప్రయోగాలకు వై.సి.పి.తెరలేపింది. ఈప్రయోగం విజయ వంతం ఐతే ఒకే!బెడిసికొట్టిందనుకో చేజేతులా సమస్యలు కొనితెచ్చు కొంటుందని రాజకీయవిశ్లేషకులుభావిస్తున్నారు. ఎత్తులు పైఎత్తులు వేసుకుంటూ అధికారపార్టీ ప్రతిపక్షపార్టీలని కన్ఫ్యూజన్ చేస్తూ ముందుకు సాగుతోంది.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏమాత్రం పట్టించు కోకుండా వరస పర్యటనలతో ప్రజల్లో విశ్వాసాన్ని పొందుతూ! దూసుకుపోతున్నారు.హామీల వర్షం కురిపిస్తూ ప్రజలను ఆకట్టుకునేప్రయత్నం చేస్తున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తనకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. మాజీమంత్రి నారా లోకేష్, కూడా గట్టిపట్టుదలతో యువతను ఆకర్షించేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. మాజీమంత్రి నారా లోకేష్, కూడా గతంకంటే మెరుగైన వాగ్ధాటితో ప్రజల్లో కొంత పట్టును సాధించాడనే చెప్పాలి!ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, సంక్షేమ పథకాల ముందు,జగన్మోహన్ రెడ్డి, చరిష్మా ముందు ప్రతిపక్ష పార్టీల ఆటలు,ఎత్తులు చిత్తు చేస్తాడా? జనసేన,తెలుగుదేశం పార్టీలను సింగిల్గా ఎదుర్కోగలడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏంజరుగబోతుంది, జనసేన పార్టీ,పవన్ కళ్యాణ్ బహిరంగ సభలకు వచ్చే ప్రజలను ఓట్లుగా మలుచుకోగలుగుతారా? అలామలుచు కోగలిగితేఅద్భుతం జరుగుతుందా చూద్దాం...?

లలిత జ్యుయాలరీ షోరూం 52వ బ్రాంచ్ ప్రారంభం

అమలాపురం, మేజర్ న్యూస్ : అంబెడ్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కేంద్రం అమలాపురంలో శనివారం లలిత జ్యూయలరీ షోరూమ్ 52వ బ్రాంచ్‌ను ఘనంగా ప్రారంభించారు. పట్టణంలోని సినిమా రోడ్డులో ఏర్పాటు చేసిన షోరూం ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, అమలాపురం ఎంపీ చింతా అనూరాధ ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వారు మీడియతో మాట్లాడుతూ కోనసీమలో షోరూంను ప్రారంభించిన అధినేత కిరణ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. లలిత జ్యువెలరీ అధినేత, బ్రాండ్ అంబాసిడర్ కిరణ్‌ను చూసేందుకు వచ్చిన కోన సీమ వాసులు కిరణ్‌తో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు కుడుపూడిసూర్య నారా యణ, అమలాపురం మునిసిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్యనాగేంద్రమణి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కలవకొలను తాతాజీ, మునిసిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణ బాబు, ఎం.డి. ఖాజార్, చెల్లుబోయిన శ్రీనివాసరావు, రుద్రరాజునానిరాజు,తిక్కిరెడ్డివెంకటేష్, చిన్న, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బండి సుజాత ఆధ్వర్యంలో ప్రజా చైతన్య పోరాటం యాత్ర

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ సాలిపేట ప్రాంతం నందు జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవ హారాల కమిటీ సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇన్‌ఛార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో బండి సుజాత ఆధ్వర్యంలో శనివారం ప్రజా చైతన్య పోరాటం యాత్ర జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలని కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ నాలుగున్నర ఏండ్ల కాలంలో దళితుల జీవితాలు పాతాళానికి దిగజారిపోయాయని వాపోతున్నారనీ, ఎక్కడ చూసినా ప్రోత్సాహ కాలు లేక నిరుత్సాహానికి గురవుతున్నారన్నారు. ఎస్.సి & ఎస్.టి కార్పోరేషన్ ఎక్కడ ఉందో భూతద్దం వేసి వెతకాలిసిన దుస్థితి నేడు వచ్చిందనీ దీనంతటికీ కారణం ఈ వై.సి.పి. ప్రభుత్వం ఈ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిదే బాధ్యత అన్నారు. ఇంత దారుణమైన పాలన కొన్ని దశాబ్దాలుగా ఎప్పుడూ చూడలేదనీ, ఎప్పుడు ఈ ప్రభుత్వ కాలం ముగుస్తుందా ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చుస్తున్నారంటే ప్రజలు ఎంత విసిగి వేసారి ఉన్నారో అర్థం చేసుకొవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో చీకట్ల శ్రీనివాసు, మిర్యాల హైమావతి, దీప్తి, బోడపాటి మరియ తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల సమస్యల నిరసన దీక్ష..

గోకవరం,మేజర్ న్యూస్ : పోలవరం నిర్వాసితులు తమ సమస్యలపై నిరసన దీక్ష చేస్తూ.. పోలవరం నిర్వాసితులకు నమ్మించి ముఖ్య మంత్రి జగన్ నట్టేట ముంచాడని సంవత్సరాలు గడిచిన ప్యాకేజీ ఇవ్వలేదని కనీస గృహ నిర్మాణాలు కూడా ఏర్పాటు చేయకుండా మాయమాటలు చెప్పి నమ్మించి మోసం చేశాడని నిర్వాసితులు తెలిపారు. రాక్షస పాలనతో ప్రజలను పాడు చేయడమే కాకుండా చక్కగా మా బ్రతుకులు బతుకుతుంటే రాక్షసుడిలా మా జీవితాల్లోకి వచ్చి మమ్మల్ని నాశనం చేశాడని పోలవరం నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై చేస్తున్న నిరసన దీక్షలో టిడిపి జనసేన పార్టీ నాయకులు వారికి మద్దతుగా నిలిచి సంఘీభావం తెలిపారు. నీకు న్యాయం జరిగే వరకూ మీతోనే మా పోరాటం అని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాటా డుతూ.. మాట తప్పాడు మడం తిప్పడు అనే మాటలు అన్న ముఖ్య మంత్రి ఈరోజు చేసిన పనిని నాయకులు ప్రశ్నించారు. ముఖ్య మంత్రి జగన్‌కు పోయేకాలం వచ్చిందని రానున్న రోజుల్లో అడ్రస్ ఉంటాడని నాయకులు హెచ్చరించారు. పోలవరం నిర్వాసితులకు రావలసిన ప్యాకేజీలను వెంటనే చెల్లించి వారికి గృహ నిర్మాణాలను నిర్మించాలని టిడిపి జనసేన పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీ రోడ్ షోలో అధికారులు పాల్గొనడం సిగ్గుచేటు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలో లోతట్టు గ్రామాల్లో శనివారం జరిగినఎమ్మెల్సీ అనంత బాబు,ఎమ్మెల్యే ధనలక్ష్మి వై ఎస్ ఆర్ పార్టీ కి చెందిన రోడ్ షో కార్యక్రమంలో మండల పరిషత్, రెవిన్యూ అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. పాల్గొన్నవారికి, పాల్గొన మని చెప్పిన వారికి సిగ్గు ఉండాలని తెలుగుదేశం పార్టీ నాయకులు గణజాల తాతారావ్ ఎద్దేవా చేసారు. ఏపీఎం ఆదేశాలతో డ్వాక్రా మహిళలు సున్నా వడ్డీ, ఆసరా పొందిన వారికి మీటింగ్ ఉంది మీరు రావాలి వచ్చినవారి పేర్లు వ్రాసి మేము ఏపీఎం కు పంపాలి అని బుక్ కీపర్లు పార్టీ మీటింగ్ లకు మహిళలును తరలిస్తున్నారని, వైస్సార్సీపీ మీటింగ్ అని చెబితే ఇష్టమున్నవారు వస్తారు, తప్పుడు ప్రచారాలతో మీటింగ్ కు తరలించడమేమిటి ? దీనికి అధికారులు కార్యాచరణ ఏమిటి ? మీరు రాజీనామా చేసి వైస్సార్సీపీ సమావేశాలకు వెళ్ళొచ్చుగా.. అధికారులూ మీరుఉద్యోగ జీవితంలో ఎప్పుడైనా ఇలాంటి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారా ?ఎవరైనా పాల్గొనమన్నారా ? గమనించుకొండి... లేదంటే మిమ్మల్ని మేము , ప్రజలు గమనిస్తూనే ఉన్నాం. ప్రజాగ్రహానికి గురికాకండి.. మరో 4నెలల్లో మా టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుంది.వైస్సార్సీపీ అరాచక పాలన,భయబ్రాంతులకు గురిచేయడం,వేధింపులు,అక్రమ కేసులకు ప్రజలు ఓటుతో వైస్సార్సీపీ కి గుణపాఠం చెప్పి టీడీపీ ని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని టీడీపీ నాయకులు గణజాల తాతారావ్ అన్నారు.

ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో రక్త వర్గ నిర్ధారణ పరీక్షలు

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ఎన్.ఎస్.ఎస్. వారి ఆధ్వర్యంలో ట్రినిటి హాస్పటల్ మరియు సిద్ధార్థ వాలంటీర్ బ్లడ్ సెంటర్ సంయుక్తంగా ఉచిత రక్త వర్గ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ బ్లడ్ గ్రూపు తెలుసుకొవడం వలన రక్తదానం చేయడానికి, అవయవదానం చేయడానికి, అలాగే మనకు వచ్చే వ్యాధుల ముప్పును కూడా తెలుసుకొవచ్చు అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ మాట్లాడుతూ కళాశాలకు చెందిన సుమారుగా 200 మంది వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని బ్లడ్ గ్రూపు తెలుసుకున్నారని అలాగే టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ కూడా ఇందులో పాల్గొని రక్త వర్గాన్ని తెలుసుకున్నారు అని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. నాగ శ్రీకాంత్, మాట్లాడుతూ రక్తవర్గాన్ని తెలుసుకుని ఉండటంవలన ప్రమాదకర పరిస్థితుల నుంచి బయటపడవచ్చు. అంతేకాకుండా 'ం' రక్త వర్గం గల వారిని 'విశ్వదాత' లు అంటారు. అలాగే 'ూదీ' రక్తవర్గం వున్నవారిని 'విశ్వగ్రహీతలు' అంటారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, కె.వి కె.ఆర్. వంశీ, పి.ఇ.టి. ఎన్.సత్యవతి, ట్రినిటీ ప్రోగ్రాం మేనేజర్ వీరేంద్ర, మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవములు

అమలాపురం, మేజర్ న్యూస్ : చెయ్యేరు నందు గల శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవములు డిసెంబర్ 14వ తేదీ నుండి డిసెంబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్.వి.ఎస్.పరమే శ్వరావు అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా రాజమహేంద్రవరం ఏపిఈపీడీసీఎల్ ఎస్ఈ టి.వి.ఎస్.ఎన్.మూర్తి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఇంధన పొదుపు వారోత్సవములో భాగంగా నిర్వహిస్తున్న ఎనర్జీ కన్సర్వేషన్ కార్యక్రమము ద్వారా విద్యుత్ వినియోగమును పొదుపు చేయు విధానము తీసుకొనవలసిన జాగ్రత్తలు, అవసరాలను విధివిధానాలను విశదీకరించారు. ఆయన చేతుల మీదిగా కళాశాలలో వాతావరణ గడియారాన్ని రిబ్బన్ కటింగ్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు 'విద్యుత్‌శక్తి ఉత్పాదన-ఆదా చేయు విధానము' వంటివి పోస్టర్ ప్రెసెంటేషన్ ద్వారా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో మరొక విశిష్ట అతిధిగా అమలాపురం ఈపిఎస్‌పిడిసిఎల్ ఈఈ ఎం.రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ పొదుపు చేయడం వల్ల పరిశ్రమలకు కలుగు ప్రయోజనాలను యువ ఇంజినీర్లకు వివరించారు. డిఈఈ ముమ్మిడివరం వీరభద్రరావు, కాట్రేనికోన ఏఈఈ బి.నాగేశ్వరావు, ముమ్మిడివరం ఏఈ యు.శివాజీ, ఉప్పులగుప్తం, ఐ.పోలవరం ఏఈ లు టి.శ్రీహరి, జి.సోమేశ్వరరావు, కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డి.వి.ఎన్.ఎస్.వర్మ, పాలకవర్గ సభ్యులు సందీప్ మరియు ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్, మెకానికల్ విభాగాధిపతి జె.పవన్ సాయి, కళాశాల విద్యాశాఖాధికారిణి జయలక్ష్మి, బి.రత్నరాజు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగాల శిక్షణకు 23న స్క్రీనింగ్ పరీక్షలు

- ఏఎస్పీ జగదీష్ అడహల్లి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన యువత పోలీసు ఉద్యోగాలు కొరకు శిక్షణ పొందడానికి అవకాశం కల్పిస్తున్నట్లు రంపచోడవరం ఏఎస్‌పి జగదీష్ అడహల్లి శనివారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం ఏఎస్‌పి జగదీష్ అడహల్లి సంయుక్త ఆధ్వర్యంలో అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఎస్‌సి జీడి కానిస్టేబుల్స్ (బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్, ఎస్ఎస్‌బి, ఐటిబిపి, ఏఆర్, ఎస్ఎస్ఎఫ్) ఉద్యోగాల నోటిఫికేషన్ గురించి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం సబ్ డివిజన్ పరిధిలోని ఏజెన్సీ 7 గిరిజన మండలాలకు చెందిన యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో 50 మంది యువతకు ఎస్ఎస్‌సి జీడి కానిస్టేబుల్స్ పరీక్ష కొరకు ఉచిత శిక్షణ, వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నారని వివరించారు. కాబట్టి రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ పరిధిలోని ఏడు మండలాల గిరిజన యువతలో అర్హులైన అభ్యర్థులు ఎస్ఎస్‌సి జీడి నోటిఫికేషన్‌కు దరఖాస్తు చేసి, అప్లికేషన్ ఐడీని, పూర్తి వివరాలను వారి పరిధిలోని మహిళా పోలీసుకు లేదా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నమోదు చేసుకోవాలన్నారు. ఈ విధంగా నమోదు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 23వ తేదీన సంబంధిత పోలీస్ స్టేషన్లలో స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. స్క్రీనింగ్ పరీక్షల్లో సెలెక్ట్ అయిన 50 మంది గిరిజన యువతకు 40 రోజులపాటు అడ్డతీగల ఐటీసిలో కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధ్యాపకులచే ఉచిత శిక్షణ ఇప్పించబడుతుందన్నారు. ఈ శిక్షణ సమయంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తారని తెలియజేశారు. కాబట్టి రంపచోడవరం ఏజెన్సీ ఏడు మండలాల పరిధిలోని గిరిజన యువత అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎస్పీ జగదీష్ అడహల్లి విజ్ఞప్తి చేశారు.

కాకరపర్రులో లబ్ధిదారులకు సి క్లాస్ పట్టాలు అందించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం కాకరపర్రు గ్రామంలో రూ.25.80 లక్షల వ్యయంతో నిర్మించిన డా.వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని నిడదవోలుశాసనసభ్యులు .జి.శ్రీనివాస్ నాయుడు డిసెంబర్ 16వ తేదీ శనివారం ప్రారంభించారు అనంతరం గ్రామంలో సి-క్లాస్ లంక భూముల లీజు పట్టాలను లబ్దిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ 2013వ సంవత్సరం నుండి పరిష్కారం దొరకని సమస్యకు, మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించామన్నారు. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసే విధానంకు బదులుగా ఐదేళ్లకు రెన్యూల్ చేస్తూ పట్టాలు అందిస్తున్నారన్నారు. లంక భూముల్లో సాగు చేసే రైతులకు లీజు పట్టాలు రెన్యువల్ సమస్యను గత టీడీపీ ప్రభుత్వ పట్టించుకోలేదన్నారు. కాకరపర్రు గ్రామంలో లంక భూముల్లో వ్యవసాయం చేసుకునే 189 మంది రైతులకు సి-క్లాస్ లంక భూముల లీజు పట్టాలను మంజూరు చేయించామన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల్లో కాకరపర్రు గ్రామంలో సుమారుగా రూ.11.45 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయారు, అలాగే సంక్షేమ కార్యక్రమాలు నిమిత్తం సుమారుగా రూ.32.42 కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాలో జమచేశామన్నారు.సి-క్లాస్ లంక భూముల లీజు పట్టాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, నిడదవోలు నియోజకవర్గ శాసనసభ్యులు జి.శ్రీనివాస్ నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేసిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు తో పెరవలి మండల ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, జడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజని కిచ్చు, స్టేట్ డైరెక్టర్ పెరవలి వైసిపి మండల పార్టీ అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణ, ఎంపీడీవో సింగంశెట్టి రమేష్ సీనియర్ అసిస్టెంట్ అరిగెల వేణుగోపాలరావు జేసియస్ మండల ఇంచార్జి రామదుగుల సూర్యనారాయణ, గ్రామ సర్పంచ్ గుబ్బల ఆదిలక్ష్మి శ్రీనివాస్, రైతు విభాగం అధ్యక్షులు ఒంటుమిల్లి రత్నాజీ వైసీపీ రాష్ట్ర నాయకుడు కుందుల భూపతిరావు చర్ల శ్రీరామచంద్రమూర్తి అంజి మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పాల్గొన్నారు.

బిజేవైఎమ్ జిల్లా కార్యదర్శిగా సత్తిరాజు

అమలాపురం, మేజర్ న్యూస్ : బి.జే.పి పార్టీ యువజన విభాగమైన భారతీయ జనతా యువ మోర్చాలో నూతనంగా ప్రకటించిన జిల్లా కమిటీలో అల్లవరం మండలంలోని తూర్పులంక గ్రామానికి చెందిన పాటి సత్తిరాజుని జిల్లా కార్యదర్శిగా నియమించినట్లు జిల్లా యువ మోర్చా అధ్యక్షులు కొండేటి ఈశ్వర్ గౌడ్ నియమిక పత్రాన్ని విడుదల జేయటం శనివారం జరిగింది. ఈ సంధ్భంగా సత్తిరాజు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు జిల్లా కమిటీలో ప్రాధాన్యం కల్పించినందుకు బి.జే.పి జిల్లా అధ్యక్షులు యాళ్ళ దొరబాబుకి, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా సుబ్బారావుకి, జిల్లా బి.జే.వై.ఎమ్ అధ్యక్షులు కొండేటి ఈశ్వర్ గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేసి, జిల్లాలో మరియు మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తాను అని తెలపటం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శిగా నియమితులైన పాటి సత్తిరాజుకి ఎన్.బి.వై.ఎస్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, బి.జే.పి మండల అధ్యక్షులు సుంకర సాయి, బాబు, సుబ్బు, కిరణ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేయటం జరిగింది.

22న హర్ష అభిమానుల ఆత్మీయ సమ్మేళనం

అమలాపురం,మేజర్న్యూస్ : అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో హర్ష అభిమానుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు ఈ నెల 22 ఏర్పాటు చేసినట్లు మాజీ ఎంపి జి.వి. హర్షకుమార్ అన్నారు. శనివారం స్థానిక శుభగృహలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు పార్టీల

ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సత్యదేవుని సన్నిధిలో మెట్ల ఉత్సవం

అన్నవరం, మేజర్ న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈరోజు మెట్ల ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ముందుగా దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి తొలి పావంచాల వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామి అమ్మవార్లను తొలి పావంచాల వద్ద రకరకాల పుష్పములతో సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. గ్రామంలో శ్రీ స్వామి అమ్మవార్లను గ్రామ ఉత్సవం నిర్వహించి మంగళ వాయిద్యాలు నడుమ శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకిలో తొలిపావంచాల నుండి కొండపైకి మెట్టు మెట్టుకు పసుపు, కుంకుమ పెడుతూ హారతి ఇచ్చి నైవేద్యం సమర్పించి కొండపైకి శ్రీ స్వామి అమ్మవార్లను తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్ మూర్తి, దేవస్థానం అధికారులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు మనందరి బాధ్యత

సామర్లకోట, మేజర్ న్యూస్ : ఇంధన వనరుల వినియోగం పై విద్యార్థి దశనుంచు అవగాహన కలిగి పొదుపుగా వాడుకోవాలని విద్యుత్ శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ఎ వి ఎన్ డి ఎస్ ప్రభాకర రావు అన్నారు. శనివారం సాయంత్రం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ అయోధ్య రామ పురం లో విద్యార్థులకు విద్యుత్ ఉపకరణాల వినియోగం పొదుపుపై ప్రధాన ఉపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ అధ్యక్షతన వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 120మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరికి 20వ తేదీ ముగింపు కార్యక్రమంలో సీనియర్, జూనియర్ విభాగాల్లో బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు ఏడిఈ కే రాంబాబు, ఏ.ఈ పి రమేష్ కుమార్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ ఊబా లక్ష్మణ రావు, లైన్ మెన్ గోపాల్, చంటి తదితరులు పాల్గొన్నారు.

చేంజెస్ విహాన్ కేర్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

అమలాపురం, మేజర్ న్యూస్ : విద్యుత్ నగర్‌లో ఉన్న చేంజెస్ విహాన్ కేర్ అండ్ సపోర్ట్ సెంటర్ నందు శనివారం జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నల్లా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్, జనసేన పార్టీ నాయకులు లింగోలు పండు, వైసిపి రాష్ట్ర నాయకులు సాక ప్రసన్న, జల్లి సుజాత మరియు వైద్య సిబ్బంది, పలువురు దాతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 120 మంది హెచ్ఐవితో బాదపడుతున్న బాధితులకు న్యూట్రిషన్ మరియు దుప్పట్లు, భోజనం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నల్లా పవన్ మాట్లాడుతూ గతంలో ఎయిడ్స్‌ని పెద్ద మహమ్మారిలా భావించేవారు కానీ ఇప్పుడు మందులు రావడం వలన దీనిని మహమ్మారిలా ఎవరు భావించడం లేదు అని అన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఆత్మస్థైర్యంతో ఉండి సమయం ప్రకారం మందులు తీసుకుంటూ మరియు తగిన పౌష్టికాహారం తీసుకోవడం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం వలన ఎటువంటి ఇబ్బంది వుండదని అన్నారు. మనమంతా ఒక్కటే అని వారిని వేరు చేసి చూడకూడదని అన్నారు. దాతలు కూడా ముందుకు వచ్చి వీరిని ఆదుకుని సహకారం అందించాలని అన్నారు.

క్రీడల్లో రాణించాలి, విద్యలో వికసించాలి

– ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్

చింతూరు,మేజర్న్యూస్ :పొరుగు రాష్ట్రమైన ఒడిస్సాలోని మల్కాంగిరి జిల్లా మోటు తాలూకా కేంద్రంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రీడల్లో రాణిస్తూ చదువులో వికసించాలని అప్పుడే ఉన్న వూరికి కన్నవారికి పేరు ప్రఖ్యాతులు లభిస్తాయన్నారు. క్రీడలు కేవలం దేశ ప్రఖ్యాతిని మాత్రమే కాకుండా దేహదారుఢ్యానికికూడాఎంతో దోహదపడతా యన్నారు. నేటి విద్యార్థులే భావి భారత పౌరులుగా ఎదగాలని గురువులు నేర్పిన పాఠాలు అనుసరిస్తూ ఎత్తుకు ఎదగాలని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే గురువుల భక్తి శ్రద్ధలతో వారిని అనుసరించాలని అప్పుడే విద్యార్థి యొక్క భవితవ్యం ఆధారపడి ఉంటుందన్నారు. మంచి ఆహారంతో పాటు ఆటలు కూడా ఆరోగ్యాన్ని ఇస్తాయని అందరూ క్రమశిక్షణతో విద్యతోపాటు క్రీడల్లో ఆసక్తి కనబరచాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు పలు క్రీడా సామాగ్రిని జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు మరియు జెకె సిటీ కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్, ట్రస్ట్ ఇంచార్జ్ సుభాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో రామకృష్ణ మిషన్ ఉచిత వైద్య శిబిరాలు

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యంలో శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా గంగవరం మండలం జడేరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానంద మహరాజ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 60మంది రోగులకు డాక్టర్ రాయుడు శ్రీనివాస్ వైద్య సేవలు అందించారని, వారిలో అవసరమైన 20మందికి రక్త పరీక్షలు చేసినట్లు స్వామిజీ తెలిపారు. ప్రతీ నెల మూడో శనివారం జడేరు గ్రామంలో వైద్య శిబిరం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్వామిజీ కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీనివాస్ రాయుడు, రామకృష్ణ మిషన్ కో–ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పోలవ రంలో...రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాల రాజమహేంద్రవరం వారిచే అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం పోతవరం గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించినట్లు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయానంద మహరాజ్ తెలిపారు.

ఈ వైద్య శిబిరంలో సుమారు 60 మంది రోగులకు డాక్టర్ రాయుడు శ్రీనివాస్ వైద్య సేవలు అందించి, అవసరమైన 32 మందికి రక్త పరీక్షలు చేసినట్లు స్వామీజీ తెలిపారు. ప్రతీ నెల మూడవ శుక్రవారం పోతవరం గ్రామంలో వైద్య శిబిరం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని స్వామిజీ కోరారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ రాయుడు శ్రీనివాస్, రామకృష్ణ మిషన్ కో–ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

– తాసిల్దార్‌కు వినతి పత్రం అందించిన అంగన్వాడీలు

పెరవలి, మేజర్ న్యూస్ : ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె డిసెంబర్ 16వ తేదీ శనివారానికి ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పెరవలి తాసిల్దార్ కార్యాలయం వద్ద పెరవలి మండల అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె శిబిరం వద్ద పట్టభద్రుల ఎమ్మెల్సీ షేక్ షాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయనకు ఘన నివాళులర్పించారు. తదుపరి పెరవలి మండలం ఇంచార్జ్ తాసిల్దార్ ఏ కనకదుర్గ కు మెమరాండం అందించారు పెరవలి మండల వ్యాప్తంగా అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన సరుకులు తో పాటు తాము స్వంతంగా కొనుగోలు చేసి పిల్లలకు వంట చేసి పెడుతున్న వంట సామాగ్రి తదితరాలు అన్ని తమ ప్రమేయం లేకుండా స్వాధీనం చేసుకున్నారని దీనిపై తగు విచారణ చేసి తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు తెలంగాణలో రోజుల తరబడి సమ్మె చేసిన అంగన్వాడీలపై ప్రభుత్వం మరియు అక్కడి నాయకులు జాలి దయ చూపించారని అయితే తమ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో తాము సమ్మె మొదలుపెట్టిన మూడో రోజునే అంగన్వాడీ సెంటర్ల తాళాలు బద్దలు కొట్టారని వారు పెరవలి మండల తాసిల్దార్ ఏ కనకదుర్గకు మొరపెట్టుకున్నారు దీనిపై పెరవలి మండలం ఇన్చార్జ్ తహసిల్దార్ ఏ కనకదుర్గ మాట్లాడుతూ పెరవలి మండలంలో అంగన్వాడి సిబ్బంది సమ్మెలో ఉన్నందున అంగన్వాడి కేంద్రాలు తెరిపించి పనిచేయు విధంగా సిబ్బందిని నియమించుచు పెరవలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ రమేష్ ఉత్తర్వులు జారీ చేశారని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ వారి డిసెంబర్ 13వ తేదీ టెలికాన్ఫరెన్స్ నందు జారీ చేసిన ఆదేశాలు డిఎల్డిఓ కొవ్వూరు వారి మౌఖిక ఆదేశాలు కు అనుగుణంగా ఎంపీడీవో పెరవలి సింగంశెట్టి రమేష్ ఈ ఆదేశాలు జారీ చేశారని ఆ ఆదేశాలకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది డిసెంబర్ 12వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్లినందున పెరవలి మండలంలోని 65 అంగన్వాడి కేంద్రాలకు తాత్కాలిక సిబ్బంది నిర్ణయించుచు ఉత్తర్వులు జారీ చేశామని ఇన్చార్జిగా నియమింపబడిన సిబ్బంది అంగన్వాడి కేంద్రాలు హ్యాండోవర్ చేసుకొని అంగన్వాడీ కేంద్రాలను నిర్వహించాలని ఈ తాత్కాలిక సిబ్బంది అందరూ అంగన్వాడీ సిబ్బంది విధుల్లోకి చేరేవరకు అంగన్వాడీ కేంద్రాలు గర్భవతులకు బాలింతలకు మరియు పిల్లలకు ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా విధులు నిర్వహించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడీ కేంద్రాల నిర్వహించిన సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ చేయుచు అంగన్వాడీ కేంద్రంలను నిర్వహించాలని ఈ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలియజేశారు మొట్టమొదటిగా అంగన్వాడీ కేంద్రాలు పంచనామా నిర్వహించి ఆయా గ్రామాలకు చెందిన వీఆర్వోలు గ్రామపంచాయతీ సెక్రటరీలు ఆయా గ్రామాల మహిళా పోలీసులు ఒక పెద్ద మనిషి పంచాయతీ సెక్రెటరీ లు కలిసి అంగన్వాడి కేంద్రం తెరిపించి ఉన్న స్టాక్ అంతా ఒక రిజిస్టర్ నందు నమోదు చేసుకుని సదరు వివరాలు తాత్కాలికంగా నియమించబడ్డ సిబ్బందికి అందజేయాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారు అలా చేశారని తాత్కాలికంగా నియమించబడ్డ సిబ్బంది విధులందు అరసత్వం వహించిన యెడల క్రమశిక్షణ చర్యలకు ఉన్నతాధికారులకు పూర్తి హక్కులు ఉన్నాయని ఆమె తెలియజేశారు అంగన్వాడీలపై ఏ విధమైన కక్ష సాధింపు చర్యలు చేయమని ఆ అంగన్వాడి సెంటర్లపై ఆధారపడ్డ వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఉండేందుకే ఉన్నత అధికారులు ఈ విధమైన ఏర్పాటు చేసినట్లు ఆమె తెలియజేశారు తదుపరి అంగన్వాడీలు ఐదో రోజు సమ్మెలో భాగంగా తమ డిమాండ్లను ప్రభుత్వం వారు పెద్ద మనసుతో ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుని తమకు న్యాయం చేయాలని లేనియెడల తమ సమ్మె కొనసాగిస్తామని తమ డిమాండ్ల సాధన కొరకు నినాదాలు చేశారు డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమం మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు అంగన్వాడీలు నిరసన దీక్షకు సమ్మెకు వివిధ వర్గాల నుండి పార్టీల నుండి అనూహ్య మద్దతు వస్తుంది ఈ కార్యక్రమంలో పెరవలి ప్రాజెక్టు నాయకులు దుర్గ, రామలక్ష్మి, శ్రీ దుర్గ, కన్యాకుమారి, దుర్గాలక్ష్మి విజయ, పుణ్యవతి, జ్యోతి,నాగలక్ష్మి, రాణి, కృష్ణవేణి, విశాలి, సత్తార్ బి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు జనసేన పార్టీతోనే పరిష్కారం

కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు జనసేన పార్టీతోనే పరిష్కారం అవుతాయని జనసేన శ్రేణులు తెలిపారు. కాకినాడ సిటిలో జనసేన పార్టీ కార్యాలయములో పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనల మేరకు జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ ఆధ్వర్యంలో శనివారం విలేకరులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ పాల్గొన్నారు. రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు జనసేన పార్టీతోనే పరిష్కారం అవుతాయని, అలాగే వారికి ఇచ్చే పించనును ప్రభుత్వం 6 వేలకు పెంచాలంటూ జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. దివ్యాంగుల సంఘం నగర అధ్యక్షుడు కర్రి ఆదినారాయణ మాట్లాడుతూ దివ్యాంగులను నిర్లక్ష్యంగా చూస్తున్నారని వారు మరియు వారి కుటుంబసభ్యుల ఓట్లు ఈ వై.సి.పి. ప్రభుత్వానికి అక్కలేదా అని ప్రశ్నించారు. దివ్యాంగులు కూడా దేశ పౌరులే, వారికి ఇదివరకు దాకా అమలు చేసిన సబ్సిడీ రుణాలు, ఇల్లు, 2016 హక్కుల చట్ట అమలు చేయాలన్నారు. దివ్యాంగుల పెళ్ళికానుకకు సంబంధించి ఉన్న నిబంధనను తొలగించి వారికి న్యాయం చేయాలని ఆదినారాయణ డిమాండ్ చేశారు. దివ్యాంగులకు పూర్తి న్యాయం జనసేన పార్టీ ద్వారానే జరుగుతుందని జనసేన నాయకులు చెప్పారు.ఈ సమావేశంలో దివ్యాంగుల సంఘం నగర అధ్యక్షులు కర్రి ఆదినారాయణ, మల్లాడి ఏసుబాబు, సత్తిబాబు, బలసాడి ఆది బాబు, గోవిందు, శ్రీనివాసు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ, జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, దివ్యాంగుల ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గ్రాండ్ క్రిస్టమస్ సెలబ్రేషన్స్

రాజమండ్రి రూరల్, మేజర్ న్యూస్ : గాలి సుబ్బరాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం ధవళేశ్వరంలోని తమ వర్క్ షాప్ లో గ్రాండ్ క్రిస్టమస్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది రోగులకు అంధ విద్యార్థులకు సేవకులకు సేవకు రాంద్రకు ,నిత్యవసర వస్తువులను నూతన వస్త్రాలను, టాబ్లెట్లను, టానిక్కులను, పంపిణీ చేశారు. 14 సంవత్సరాలు పైగా ప్రతి నెల తమ ఫౌండేషన్ పై అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని దీనులకు రోగులకు సేవ చేయడమే ముఖ్య ఉద్దేశమని వ్యవస్థాపక అధ్యక్షులు గాలి సుబ్బరాజు తెలిపారు. క్రిస్మస్ పురస్కరించుకొని మాట్లాడుతూ ప్రజలను పాపాల నుండి విముక్తి చేయడానికి తాను మరణమైన ఏకైక దేవుడని ఏసుక్రీస్తును శ్లాగించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బిషప్ లు దైవ వర్తమానికులు ఏసుక్రీస్తు అద్భుత కార్యాలను జన్మదిన ఘట్టాలను వివరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ ఈ ఎల్ సి మోడరేటర్ బిషప్ రైట్. రెవరెండ్ .శ్యామ్ సంపత్ క్రిస్మస్ సందేశాన్ని అందించారు .బిషప్ దేశాబత్తుల సంతోష్ బాబు, పాస్టర్ ఎస్ డేవిడ్, రెవరెండ్ డాక్టర్ సంజీవరావు, రెవరెండ్ డి. దాసన్న, బిషప్ ఎంఎస్ సమర్పణ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. మరో ముఖ్య అతిథి సుదర్శన్ షాపింగ్ మాల్ అధినేత ఎల్ సుదర్శన్ రావు కేక్ కట్ చేసి ముగింపు ప్రార్థన చేశారు. సుబ్బరాజు సతీమణి గాలి కమలసుబ్బ రాజు ఆధ్వర్యంలో ఆల్ నైట్ ప్రేయర్ టీమ్ వారు క్రిస్మస్ గీతాలను ఆలపించారు.ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పై పలువురు వక్తలు కొనియాడారు.

కళ్ళకు గంతలతో అంగన్‌వాడీల నిరసన

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె శనివారానికి 5వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు తలారి నాగమణి మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, దానికి నిరసనగా అంగన్‌వాడీలు కళ్ళకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశామని ఆమె తెలిపారు. అలాగే రాష్ట్రంలో లక్ష 40వేల మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్భంధాలు ప్రయోగించి, అణచివేయాలని చూస్తుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అంగన్‌వాడీల న్యాయమైన కొర్కెలను పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. పాండవగిరి పెయింటింగ్ వర్కర్సు యూనియన్ నాయకులు, ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్సు యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ, నీలం శ్రీనులు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో చావల చందు, కరణం అప్పారావు, గొల్ల భద్రరావు, వడ్డి సత్యనారాయణ, కె.శివకుమార్, అర్జునరావు, సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు నాగమణి, అమల, వరలక్ష్మీ, ఫాతిమా, ఎస్తేర్‌రాణి, వనకుమారి, వసంత, తులసి, పద్మ, స్నేహలత, నెహ్రూ కుమారి, కాలె దేవి, జె.సూర్యకుమారి, జ్యోతి, మాచరమ్మ, లోవతల్లి తదితరులు పాల్గొన్నారు. సమ్మె ప్రారంభానికి ముందుగా రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉభయ గోదావరి జిల్లాల శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

జగన్మోహన్ రెడ్డి ఎంతో కాలం ప్రజలను మోసం చేయలేరు

కాకినాడ, మేజర్ న్యూస్ : దొరికిన కాడికి పథకాలలో సొమ్ముని అవినీతి రూపంలో తన అకౌంట్లో వేసుకుంటూ పైకి మాత్రం కపటి ప్రేమ వల్లిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఎంతో కాలం ప్రజలను మోసం చేయలేరని, రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తెలుగుదేశం కలిపి ఖచ్చితంగా అధికారం చేపడుతుందని రాష్ట్ర సమితి కార్యదర్శి వాసిరెడ్డి శివ పేర్కొన్నారు. కాకినాడ సిటీ జనసేన పార్టీ ఇంచార్జ్ ముత్తాశశిధర్ ఆదేశాల మేరకు నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడలో అందరి నోటా కార్యక్రమం స్థానిక బాలా చెరువు వద్ద రాష్ట్ర సమితి కార్యదర్శి వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో జరిగింది.ఒక పక్కన అడ్డగోలుగా భూములు కేటాయిస్తూ మరొక పక్క దొరికిన కాడికి పథకాలలో సొమ్ముని అవినీతి రూపంలో తన అకౌంట్లో వేసుకుంటూ పైకి మాత్రం కపటి ప్రేమ వల్లిస్తున్న జగన్మోహన్ రెడ్డి ఎంతో కాలం ప్రజలను మోసం చేయలేరని, రాబోయే రోజుల్లో జనసేన పార్టీ తెలుగుదేశం కలిపి ఖచ్చితంగా అధికారం చేపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తలాటం సత్య, సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, మహమ్మద్ సమీర్, శంకర్, సుంకర సురేష్, మనోహర్లాల్ గుప్తా, వాసిరెడ్డి సతీష్, సాయి, శివాజీ యాదవ్, వరి పల్లి ప్రసాద్, వాసిరెడ్డి సత్య కుమార్, దుర్గాప్రసాద్, చీకట్ల వాసు, సతీష్, తుమ్మలపల్లి సీతారాం, వీర మహిళలు బోడపాటి సుజాత, దీప్తి ,మరియ,మిర్యాల హైమావతి, కాశ్మీర్ ఖాన్, వరద దొరబాబు, బద్ది శివ, వాడ్రేవు లోవరాజు, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలి

– డిఎల్‌పిఓ బాలామణి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం డివిజన్ పరిధిలో గల 11 మండలాలలో ఇంటి పన్నుల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని, పెద్దాపురం డిఎల్‌పిఓ ఎం.బాలామణి ఆదేశించారు. శనివారం పెద్దాపురం డిఎల్‌పిఓ కార్యాలయంలో డివిజన్ పరిధిలో గల 11 మండలాల ఇఓ & పిఆర్‌డిలకు ఇంటి పన్నుల వసూళ్ళపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందన పిటిషన్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు, గ్రామాలలో నిర్వహిస్తున్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా శానిటేషన్ పనులపై, ఎస్‌డబ్లూపి షెడ్డుల నిర్వహణ వంటి వాటిపై మండలాల వారీగా సమీక్షించి, త్వరితగతిన పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఆమె సూచించారు. ఈ సమావేశంలో నక్కా సత్యనారాయణమూర్తి, డివిజన్‌లోని 11 మండలాల ఇఓ & పిఆర్‌డిలు, డిఎల్‌పిఓ కార్యాలయ సిబ్బంది వెంకట్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడకండి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

– జడ్పీటిసి వాళ్ళ రంగారెడ్డి
– తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : అధైర్య పడకండి తెలుగుదేశం పార్టీ,మీ కుటుంబానికి అండగా నిలుస్తుందని జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, స్పష్టంచేశారు. శనివారం సీతంపేట గ్రామంలో అగ్నిప్రమాదం బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులు,బియ్యం,దుప్పట్లు, కండువాలు, లుంగీలు, చీరలు,సహాయం చేశారు. ఈ సందర్భంగా అగ్నిబాధిత కుటుంబాన్ని ఓదార్చి మీకు మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ,తోడుగా ఉంటుందని ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో తెలుగుదేశం మండల కార్యదర్శి బురకా కన్నారావు,మాజీ జడ్పీ. టి.సి. ముత్యాల రామారావు, బీరక సూర్య ప్రకాష్ రావు, అచ్చి రాజు, సీనియర్ నాయకులు పాయం రామారావు, సింహాచలం, ఆకోజు రంగాచారి,సోడి వెంకమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమతారా నింగిలోకి

కూనవరం, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కూలవరంలో యు.టి.ఎఫ్.అధ్యక్షులు అనిగె.నాగేశ్వరరావు గారి అధ్యక్షతన ఉద్యమతార అమరజీవి కామ్రేడ్ షేక్ షాబ్జి గారి సంతాప సభ జరిగింది.ఈ సంతాప సభ లో ముందుగా షాబ్జి గారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించిన అనంతరం యు.టి.ఎఫ్.మండల ప్రధాన కార్యదర్శి పి.కన్నారావు గారు మాట్లాడుతూ తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల టీచర్స్ యం.ఎల్.సి.ఉద్యమతారా నింగిలోకి మన నుంచి దూరమై తిరిగి రానిలోకానికి వెళ్లి పోయారని, ప్రశ్నించే గొంతుక మూగ బోయిందని, షాబ్జి గారి లాంటి ఉద్యమ నేత ను కోల్పోవడం మన సంఘానికి తీరానిలోటు అని, ఆయన లాంటి ఆదర్శ ప్రయమైన నాయకులను ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో తయారు చేయడం చాలా కష్టమైన పని అని, ప్రజా సమస్యలే తన ఊపిరిగా భావించి ప్రజల కోసం అంటూ మన నుండి వెళ్లి పోవడం బాధాకరం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంత,సత్య,జయ,మహాతి, కుమారి,ప్రమీళ,ఆనంద్,బాపన్న, రాంబాబు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహా సభలు విజయవంతం చేద్దాం

అమలాపురం, మేజర్ న్యూస్ : శ్రీ వేంకటేశ్వర డిగ్రీ అండ్ పిజి కళాశాలలో ఆంధ్ర సేవారత్న, డొక్కా సీతమ్మ నేషనల్ అవార్డ్ గ్రహీత కరాటం ప్రవీణ్ అధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యాయ జెఏసి నాయకులను సమావేశపరిచి అంతర్జాతీయ తెలుగు మహా సభలు విజయవంతం చేయాలని, ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కిమ్స్ చైర్మన్ కె.చైతన్య రాజు, గజల్ శ్రీనివాస్ అధ్వర్యంలో జనవరి 5,6,7 తేదీలలో రాజమండ్రి గైట్ క్యాంపస్‌లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కవులు, రచయితలు, గవర్నర్‌లు, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయ మూర్తులు పాటు తాము ఈ